


అమ్మ ఒడి, ట్యాబులు, విద్యాకానుక, గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన
విద్య
మౌలిక వసతులు, సుపరిపాలన
అభివృద్ధి
ఆరోగ్య శ్రీ, ఆరోగ్య ఆసరా, విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్, 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, జగనన్న ఆరోగ్య సురక్ష
వైద్యం
సామాజిక భద్రత
వ్యవసాయం
మహిళా సాధికారత
ఉన్నత విద్య
పేదలందరికీ ఇళ్లు
అక్కచెల్లెమ్మల పేరిట పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు
నాడు-నేడు
నాడు-నేడు స్కూళ్లు, ఆసుపత్రులు
విజ్ఞులైన ఆమదాలవలస నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి
తమ్మినేని సీతారాం అను నేను ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. మీ అతి పవిత్రమైన, విలువైన ఓటును "ఫ్యాన్" గుర్తుపై వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన
ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం నమూనా
1
2
3 తమ్మినేని సీతారాం
4
5
6
7
8 NOTA
పోలింగ్ తేది: 13-05-2024 సోమవారం
బ్యాలెట్ నెం. 3
తమ్మినేని సీతారాం
ఆమదాలవలస నియోజకవర్గ
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి
మీ అతి విలువైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి అఖండమైన మెజార్టీతో గెలిపించ ప్రార్థన

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నేత కాకర్ల మృతికి సంతాపం


కాకర్ల పైడిలింగం(ఫైల్)

పొందూరు : పొందూరు వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ కాకర్ల పైడిలింగం ఆదివారం తన నివాసంలో మృతి చెందారు. ఆయన వయస్సు 81 ఏళ్లు. ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు కాకర్ల రాజారావు శ్రీశైలం దేవస్థానం దేవాంగ సత్రం డైరెక్టర్‌గా, కోడలు కాకర్ల చల్లమాంబ ప్రస్తుత వైస్ ఎంపీపీగా ఉన్నారు. కాకర్ల పైడిలింగం ప్రజాసేవలో ముందుండేవారు. ఏటా 2500 మందికి వస్త్రదానం చేస్తుంటారు. స్థానిక దేవాంగుల కాలనీలో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి 400 గజాల స్థలాన్ని, దేవాంగ సామాజిక భవన నిర్మాణానికి 150 గజాల స్థలాన్ని ఉదారంగా దానం చేశారు. పైడిలింగం మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

మండల సర్వేయర్ మృతి


చింత మహేష్(ఫైల్)

బూర్జ: మండలంలోని లక్కుపురం గ్రామానికి చెందిన చింత మహేష్ (40) ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన విజయనగరం జిల్లా రేగిడి మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం విరోచనాలు ఎక్కువగా అవడంతో కుటుంబ సభ్యులు పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. మహేష్‌కు భార్య స్వాతి, ఇద్దరు కుమార్తు, కుమార్తె ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉజ్జడి బండి ఊరేగింపు

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట వద్ద వంశధార నదీతీరంలో కొలువైన బంగారమ్మతల్లి పెద్ద పండగలు సందర్భంగా ఆదివారం ఉజ్జడి బండి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ వీధుల్లో ఉజ్జడి బండిని ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు బండి నిండుగా ప్రసాదాలను సమర్పించారు. గ్రామ పొలిమేర వరకు తీసువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరికి దిష్టిదోషం లేకుండా అమ్మవారికి బలిదానం చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 28 వరకు అమ్మవారి పండగలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం


ఆమదాలవలస: పోలింగ్ మెటీరియల్‌ను తీసుకుంటున్న పోలింగ్ సిబ్బంది


పాతపట్నం: మార్కెట్ యార్డులో పోలింగ్ స్టాల్‌లో ఉన్న ఎన్నికల సిబ్బంది


కొత్తూరు: వసప పోలింగ్ స్టేషన్‌కు చేరుకున్న పోలింగ్ సిబ్బంది

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గంలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ ఆదివారం తెలిపారు. నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1,93,858 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు. ఆమదాలవలస మున్సిపాలిటీ, ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది, మెటీరియల్ డంపింగ్ చేసేందుకు 33 రూట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆయా రూట్‌లకు సంబంధించి రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు ఉదయం నుంచి పోలింగ్ సిబ్బంది చేరుకుని ఈవీఎంలు, మెటీరియల్స్‌ను తీసుకొని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఈ పంపిణీ కార్యక్రమాలను ఆర్‌ఓ, రెవెన్యూ అధికారులు పరిశీలనలు జరిపారు. సోమవారం జరగనున్న ఎన్నికలకు సంబంధించి 36 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేశారు. ఆ బూత్‌ను జేసీ నవీన్ పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు.

అలసత్వం వహిస్తే చర్యలు

పాతపట్నం: జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి తరలించామని ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈఓ రావాడ వెంకట్రావ్, ఆర్వో ఎం.అప్పారావు అన్నారు. పాతపట్నం మార్కెట్ కమిటీ ఆవరణలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల తరలింపును ఆదివారం అధికారులు పరిశీలించారు. పీఓలు, ఏపీఓలతోపాటు ఎన్నికల సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు.

పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు

పాతపట్నం: పాతపట్నం నియోజవకర్గంలోని పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, ఎల్.ఎన్‌పేట మండలాల్లోని 322 పోలింగ్ కేంద్రాలకు 33 రూట్‌ల ద్వారా ఈవీఎం, వీవీ ప్యాట్‌లు ఆదివారం తరలించారు. 381 పీఓలు, 385 ఏపీఓలు, 1490 ఓపీఓలు, మైక్రోఅబ్జర్‌వర్లు 86 మంది బయలుదేరి ఆయా రూట్ బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. ముందుగా పోలింగ్ కౌంటర్‌ల వద్దకు చేరుకుని ఒక్కొక్క కౌంటర్ పరిధిలో 8-10 వరకు పోలింగ్ కేంద్రాల సామగ్రిని ఆయా పీఓలకు అందజేశారు.

కొత్తూరు: మండలంలోని 80 పోలింగ్ స్టేషన్లకు 560 మంది పోలింగ్ సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేందుకు 150 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగింది.

పాతపట్నం: మండలంలోని 77 పోలింగ్ కేంద్రాలకు పీఓలు, ఏపీఓలు, సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయలు సరిచూసుకుని, సోమవారం ఉదయం 5.30 మాక్ పోలింగ్ నిర్వహిస్తాని పీఓలు తెలిపారు.

హిరమండలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలోని 44 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రాంభం కానుందన్నారు. తహసీల్దార్ బి.సుధాకర్ ఎస్సై జి.నారాయణస్వామి మాట్లాడుతూ 44 పోలింగ్ కేంద్రాల పరిధిలో 32,668ఓటర్లు ఉన్నారని తెలిపారు. హిరమండలం, రుగడ, కొమనాపల్లి, గులుమూరు పోలింగ్ కేంద్రాలు సతమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరు సీఐలు, 60మంది పోలీస్ సిబ్బంది, 10 మంది ప్రత్యేక బలగాల పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బూర్జ: మండలంలోని 55 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలో 34,510 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 17,284 మంది, స్త్రీలు 17,226 మంది ఓటర్లు ఉన్నారు.


పాతపట్నం: ఈవీఎం, వీవీ ప్యాట్‌లతో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన పీఓలు, ఏపీఓలు

పటిష్ట బందోబస్తు


మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రేమ్ కాజల్

పాతపట్నం: సార్వత్రిక ఎన్నిలకు ప్రశాంతంగా నిర్వహించేలా తమ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేశామని అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్ అన్నారు. పాతపట్నం మార్కెట్ యార్డులో పోలీసు సిబ్బందితో ఎన్నికల పక్రియ కోసం ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో 322 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుందన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో 45 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఈ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో పాటు బందోబస్తు కట్టుదిట్టం చేశామన్నారు. డీఎస్పీ (దిశ) సీఐ ఆర్.శ్రీనివాసరావుతో పాటు మరో ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కనిస్టేబుళ్లు, ఏఆర్ పోలీసులు, హోంగార్డులు మొత్తం 556 మంది సిబ్బంది పాల్గొంటారన్నారు. కేంద్ర బలగాలు సిబ్బంది ఎన్నికల్లో విధులు నిర్వహిస్తారని ఏఎస్పీ చెప్పారు. సీఐ నల్లి సాయి, ఎస్‌ఐలు మహమ్మద్ యాసిన్, రాజేష్, నాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: సరుబుజ్జిలి మండలం తెలిగిపెంట పంచాయతీ ఎల్.పి.ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆమదాలవలస స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం అసెంబ్లీ అభ్యర్థి తమ్మినేని సీతారాం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బెవర మల్లేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

1920 మద్యం బాటిళ్ల పట్టివేత


స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్ల బాక్సులతో సెబ్ పోలీసులు

కొత్తూరు: కొత్తూరు మండలం కుంటిభద్ర సమీపంలో వంశదార నది ఒడ్డున టీడీపీ వర్గీయుల నుంచి ఒడిశా చెందిన 1920 మద్యం బాటిళ్లను సెబ్ సీఐ బి.జయరాం రెడ్డి , ఎస్ఐ కె.శ్రావణిలు సిబ్బందితో కలిసి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఈబీ జాయింట్ డైరెక్టర్ డి.గంగాధరం ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో దాడులు చేసి స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ.30445 లక్షలు ఉంటుందని సీఐ చెప్పారు. పట్టుకున్న మద్యం నిల్వలను పలాస అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అరా బేగం పరిశీలించారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండండి


పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

ఆమదాలవలస: ఎన్నికల విధుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జి.ఆర్.రాధిక సూచించారు. ఆదివారం ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్నికల విధులకు హాజరయ్యే పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు కూడా సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో 33 రూట్లలో మొబైల్ పార్టీలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల బందోబస్తు నిమిత్తం నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 11 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 118 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 11 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు, 35 మంది హోంగార్డులతో కలిపి మొత్తం 205 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రేమ కాజల్, డీఎస్పీలు వై.శృతి, విజయ్‌కుమార్, ఆమదాలవలస సీఐ దివాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రినాథస్వామి ఉత్సవాలు ప్రారంభం

హిరమండలం: మండలంలోని అంబావల్లిలో త్రినాథ స్వామి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు రాధాకృష్ణ, మణికంఠ పండా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా వైశాఖ మాసంలో వచ్చే ఆదివారాల్లో త్రినాథ వ్రతాలు వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.


పూజలందుకుంటున్న త్రినాథస్వాములు